లేడీస్ కోచ్‌లలో సీసీ కెమెరాలు పెడతాం

ఎంఎంటీఎస్ ఘటనలో దర్యాప్తు వేగవంతం చేశాం: ఎస్పీ చందనాదీప్తి

సిటీబ్యూరో, మార్చి 26(నమస్తే తెలంగాణ): రైల్వేలలో భద్రత పెంచుతున్నామని, లేడీస్ కోచ్‌లలో సీసీ కెమెరాలు పెట్టాలని ప్రతిపాదనలు పంపినట్లు రైల్వే ఎస్పీ చందనా దీప్తి అన్నారు. ఎంఎంటీఎస్ ఘటనలో దర్యాప్తును వేగవంతం చేశామని సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఒకట్రెండు రోజుల్లో వివరిస్తామని వెల్లడించారు. రైల్వేలలో మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై నమస్తే తెలంగాణతో చందనాదీప్తి మాట్లాడారు.

లేడీస్ కోచ్‌లోనే కూర్చోండి

ఒంటరిగా ఉన్నప్పుడు మహిళలు లేడీస్‌కోచ్‌లోనే కూర్చోవాలని ఎస్పీ చందనాదీప్తి సూచించారు. ఈ కోచ్ గార్డ్ దగ్గరే ఉంటుంది కాబట్టి ఏదైనా సమస్య వస్తే అలారమ్ మోగిస్తే అది విని గార్డు వెంటనే అప్రమత్తమవుతారని చెప్పారు. మహిళల కోచ్‌లో మహిళలు కాని వారెక్కినా, అనుమానితులు ఎక్కినా వెంటనే రైల్వే సిబ్బందికి తెలపాలని తెలిపారు. గతంలో లేడీస్ కోచ్‌లో ఎక్కిందుకు ఓ వికలాంగుడికి అవకాశమిస్తే అతడు మహిళలను హత్య చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు. రైల్వే ప్రయాణంలో మహిళలకు ఏవైనా ఇబ్బందులు వస్తే వెంటనే 139కి కాల్ చేయాలని ఆమె సూచించారు. రైల్వే స్టేషన్లలో ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీలు పెట్రోలింగ్‌లో ఉంటారని, కాల్ చేసిన 10 నిముషాల్లో సంఘటనాస్థలానికి చేరుకుని వారిని రక్షిస్తారని ఆమె భరోసా ఇచ్చారు. అయితే రైల్వే స్టేషన్లలో కూడా మహిళల పట్ల కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని, ఒక్క రైల్వే పోలీసులకే కాకుండా అక్కడున్న రైల్వే సిబ్బందికి కూడా ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు.

మహిళల భద్రత-భరోసా విషయంలో ప్రత్యేక క్యాంపెయిన్‌లు చేస్తున్నామని, వేసవికాలంలో నేరాలు ఎక్కువగా జరుగుతుంటాయని, ముఖ్యంగా రైలులో ప్రయాణించేసమయంలో కిటికీల దగ్గర కూర్చోవద్దని, మహిళలు నగలు వేసుకుని కూర్చొని ఆదమరిస్తే దొంగతనాలు జరిగే అవకాశముంటుందని తెలిపారు. మహిళా కోచ్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని చందనాదీప్తి పేర్కొన్నారు.

సెల్ఫీ కూడా కారణమా?

ఎంఎంటీఎస్ ఘటనకు సంబంధించి తమకు కొన్ని అనుమానాలున్నాయని ఎస్పీ చందనాదీప్తి చెప్పారు. అనుమానితుడు మద్యంమత్తులో ఉంటున్నాడని, అతనికి ఫోన్ కూడా లేదని తెలిపారు. ఆ రోజు ఎంఎంటీఎస్ రైలులో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అసలేం జరిగి ఉంటుందన్న విషయంపై ఓ కొలిక్కి రాలేకపోతున్నామని ఆమె తెలిపారు. బాధితురాలు చికిత్స పొందుతున్నది ఆమె ఇంకా మగత లో నుంచి పూర్తిగా బయటికి రాలేదని చెప్పారు. ఫలానా వ్యక్తే అనుమానితుడంటూ బాధితురాలు చెబుతున్నది కానీ.. అనుమానితుడు అతడేనా అనే విషయాన్ని ఖరారు చేయలేకపోతున్నామంటూ వెల్లడించారు. బాధితురాలికి డేంజరస్ సెల్ఫీలు దిగే అలవాటున్నట్లుగా తమ దర్యాప్తులో తెలిసిందని, ఆ కోణంలోనూ విచారణ జరుపుతున్నామని చందనాదీప్తి వెల్లడించారు.

స్పోర్ట్స్ బైక్... ప్రాణం తీసింది

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

బేగంపేట్ / బన్సీలాల్‌పేట మార్చి 26: సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మహంకాళి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బన్సీలాల్ పేట కు చెందిన ప్రణయ్(19) అక్షయ్(21) జీహెచ్‌ఎంసీ పెస్ట్ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్నారు. ఇద్దరూ కలిసి స్పోర్ట్స్ బైక్ పై ఉదయం 5 గంటల ప్రాంతంలో మహంకాళి పీఎస్ పరిధిలోని సరోజినీ దేవీ రోడ్ లో, మినర్వా గ్రాండ్ హోటల్ చౌరస్తా వద్ద బైక్ పై అతివేగంగా వెళుతూ ఓ కారును ఢీకొట్టారు. ఈ ఘటనలో సీసీ నగర్ కు చెందిన ప్రణయ్ అక్కడికక్కడే చనిపోగా, అక్షిత్ .. దవాఖానకు తీసుకెళ్తుండగా మరణించాడు. దీంతో ఆ రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది.

లారీ దూసుకొచ్చి.. కానిస్టేబుల్ దంపతులు

రామంతపూర్ ,మార్చి 26 : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం తిమ్మాపూర్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రామంతాపూర్ నెహ్రూ నగర్ నివాసితులైన కానిస్టేబుల్ పాండు (కానిస్టేబుల్), సక్కు భాయ్(రెవిన్యూ ఉద్యోగి) దంపతులు మరణించారు.ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ అదుపుతప్పి లారీని ఢీకొట్టడంతో లారీ స్కూటీ పైకి దూసుకెళ్లింది. దీంతో స్కూటీ మీద ప్రయాణిస్తున్న దంపతులలో భార్య సక్కుబాయి (36) అక్కడికక్కడే మృతి చెందగా భర్త పాండు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో కన్ను ముశాడు.కాగా వారి స్వగ్రామమైన కొందూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ (కోడ్-05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమినిటీ సెంటర్, బస్ టర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500 095, టిఎస్. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ {ఎన్‌ఫోర్స్‌మెంట్} రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **రుణగ్రహీత: శ్రీ గూడల గిరీష్ తండ్రి గూడల వరప్రసాద్ రావు** నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **26-03-2025 నాటికి రూ. 24,76,389/- (ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్ట్ రేట్ ప్రకారం 27-03-2025 నుండి భవిష్యత్ వడ్డీ, ఖర్చులతో సహా రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **17-04-2025**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

రిజర్వు ధర: రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు బయానా: రూ. 3,50,000/- (మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ

ఎస్ఆర్ఓ మల్కాజ్గిరి వద్ద, శ్రీ గూడల గిరిష్ పేరున 12-11-2018 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8742/2018 ప్రకారం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), మల్కాజ్గిరి సర్కిల్ మరియు మండలం, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో, శివపురి వద్ద గల సర్వే నెం.లు 5, 6, 11, 12, 14, 15, 16, 8/1 మరియు 9/1లో ప్లాట్ నెం.లు 98 మరియు 100లో ఇం.నెం. 24-143/5/1ఎలో నిర్మించబడిన, 346.66 చ.గజాలు లేదా 289.81 చ.మీటర్లు విస్తీర్ణంలో, 21.55 చ.గజాలు లేదా 18.01 చ.మీటర్లు విస్తీర్ణం భూమి దామాషా అవిభాజ్య వాటాతో సహా, 840 చ.అ. ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) మున్సిపల్ నెం.24-143/201 (PTI No.1170603302) కలిగిన, శ్రీ వెంకట సాయి అపార్ట్‌మెంట్స్‌లో రెండవ అంతస్తులో నెం.201 కలిగిన నివాస డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ యావత్తు, **సరిహద్దులు:** (సేల్ డీడ్ ప్రకారం) **ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఫ్లాట్ నెం.205 మరియు 4'' కారిడార్, **తూర్పు:** కారిడార్ మరియు మెట్లు, **పడమర:** ఖాళీ.

రిజర్వు ధర : రూ. 35,00,000/-, బయానా : రూ. 3,50,000/-
బయానా చివరి తేదీ: 16-04-2025, బిడ్ పెంపుదల రూ. 50,000/-, వేలం తేదీ: 17-04-2025
సమయం: ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం॥ వరకు. ఆస్తి ఐడి: SBIN200032546716

గమనిక: అన్ని వర్తించు పన్నులు, విద్యుత్ బిల్లులు, వర్తించు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, పన్నులు, GST, రుసుములు మొదలగునవి గెలుపొందిన బిడ్డరు భరించాలి.
ఇ-వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ SISL ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తమ వెబ్‌పోర్టల్ **https://baanknet.com** లో నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమకుతాము రిజిస్టర్ కావలెను మరియు **https://baanknet.com** లో ఏర్పాటు చేయబడిన గైడ్‌లైన్స్ ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా క్రియేట్ చేయబడిన వర్చువల్ వాలెట్‌లో బయానాను డిపాజిట్ చేయవలెను. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్, బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సె బిడ్డింగ్ నియమనిబంధనల కొరకు సహాయం కోరు కాగోరు బిడ్డర్లు వెబ్‌సైట్ **https://baanknet.com** ను దర్శించండి.
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **https://www.sbi. co.in** మరియు వెబ్‌సైట్ **https://baanknet.com** లో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి. తదుపరి వివరాల కొరకు **16-04-2025**న సా॥ **5.00 గం.లోగా** ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పనిరోజున దిగువ అధికారులను సంప్రదించగలరు:
1) **శ్రీమతి కె.గీతాలక్ష్మి, మేనేజర్, మొబైల్ నెం. 8019129092, 2) శ్రీ T.M. జయరాముడు, చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. 9494431902**

తేది: 26-03-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, హైదరాబాద్

పెళ్లి కావడం లేదని జీవితం పై విరక్తి చెంది..

రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వ వైద్యుడు

మారేడ్‌పల్లి, మార్చి 26: పెళ్లి కావడం లేదని ఓ ప్రభుత్వ వైద్యుడు జీవితం పై విరక్తి చెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ రాష్ట్రానికి చెందిన పురోహిత్ కిశోర్ (34) కొంత కాలం క్రితం కుటుంబ సభ్యులతో కలిసి కాప్రా సైనిక్‌పురి లో నివాసం ఉంటూ...అల్వాల్‌లోని బస్తీ దవఖానాలో వైద్యుడిగా పని చే స్తున్నాడు. అయితే కిశోర్ కు గత కొద్ది రోజులుగా పెళ్లి సంబంధాలు చూస్తుండగా ఇటీవలే ఓ యువతితో నిశ్చితార్థం జరిగింది. అనంతరం కొద్ది రోజుల తరువాత ఆ పెళ్లి సంబంధం రద్దైంది. దీంతో అప్పటి నుంచి మానసికంగా డాక్టర్ కిశోర్ కుంగిపోతున్నాడు. అప్పటి నుంచి పెళ్లి సంబంధాలు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన మృతుడు కిశోర్‌బుధవారం ఉదయం తన నివాసం నుంచి ద్విచక్ర వాహనం పై కెవెల్లరీ బ్యారక్ రైల్వే స్టేషన్ వద్ద నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆన్‌లైన్‌లో నకిలీ ఉత్పత్తులు

సిటీబ్యూరో, మార్చి 26(నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ నకిలీ ఉత్పత్తులు అమ్ముతూ మోసం చేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన విశేష్ అహుజా అనే వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత సంవత్సరం నవంబర్‌లో హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి విశేష్ ఆహుజాపై చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు. పునర్జీవని ప్రైవేట్‌కంపెనీకి చెందిన ర్యాబిట్‌బ్లడ్‌హెయిర్‌ఆయిల్ కు బదులు అదే పేరుతో నకిలీ ఉత్పత్తులు తయారు చేసి ఆన్‌లైన్‌లో అమ్ముతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అందచందాలతో ఇన్‌స్టా రీల్స్ పరిచయాలతో గంజా సేల్స్

పట్టుబడ్డ గంజాయి లేడీ డాన్.. ఒరిస్సాలో అరెస్టు చేసిన ఆబ్కారీ పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): సినీ హీరోయిన్‌లా ఇన్‌స్టాగ్రామ్‌లో చేస్తుంది. అందచందాలతో యువకులను ఆకర్షిస్తుంది. ఇన్‌బాక్స్‌లోకి రాగానే మాటల్లో పెట్టి.. మెలమెల్లగా గంజాయి వ్యాపారంలోకి దింపుతుంది. అలా చేస్తూ పెద్ద ఎత్తున గంజాయిని రాష్ట్రాలు దాటిస్తున్న ఒడిశాకు చెందిన ఓ లేడీడాన్‌ను ఆబ్కారీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌టిఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం...ఒడిశా రాష్ట్రం కుర్ధా జిల్లా, కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు అలియాస్ గీతా సాహు గత 4 ఏండ్ల నుంచి హోల్ సెల్ గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నది. భువనేశ్వర్‌కు దగ్గరగా ఉండడంతో సంగీతా సాహు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన గంజాయి వ్యాపారులతో పరిచయాలు ఏర్పర్చుకుని వారికి పెద్ద ఎత్తున గంజాయిని సరఫరా చేస్తున్నది. తన వ్యాపారాన్ని విస్తరించే క్రమంలో నిందితురాలు ఇన్‌స్టాగ్రామ్‌లో తన అందచందాలతో రీల్స్ చేస్తూ యువతను ఆకర్షిస్తున్నది. వారితో పరిచయాలు ఏర్పర్చుకుని ఇన్‌బాక్స్‌లో చాట్ చేస్తూ ఔత్సాహికులైన వారిద్వారా ఆయా ప్రాంతాలకు గంజాయి సరఫరా చేయిస్తున్నది. ఈ క్రమంలోనే 2022లో ఒడిశా నుంచి ముంబైకి గంజాయి రవాణా చేస్తూ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులకు పట్టుబడింది. ఈ నేపథ్యంలో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవించిన సమయంలో ధూల్‌పేటకు చెందిన శీలాబాయి, నేహాబాయి, ఇషికాసింగ్, విశాల్‌సింగ్‌లతో పరిచయం ఏర్పర్చుకున్నది. జైలు నుంచి విడుదలైన తరువాత వారికి గంజాయి సరఫరా చేయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలో ధూల్‌పేటలో పట్టుబడిన నాలుగు గంజాయి కేసులు సహా రైల్వే పోలీసు స్టేషన్‌లో కలిపి మొత్తం నగరంలో ఐదు గంజాయి కేసులు నమోదై ఉన్నాయి. అయితే నగరంలో గంజాయి విక్రయాలను కట్టడి చేయడంతో పాటు అసలు సరఫరాదారులపైననే ఉక్కుపాదం మోపాలని ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆపరేషన్ ధూల్‌పేట ప్రత్యేక బృందం ఒడిశా వెళ్లి, ఎట్టకేలకు బుధవారం సంగీతాసాహును అరెస్టు చేసింది. ఈ సందర్భంగా ఒడిశాకు వెళ్లిన టీమ్ లీడర్ అంజిరెడ్డి, ఎస్సై సైదులు, హెడ్ కానిస్టేబుల్ కె శ్రీధర్ , కానిస్టేబుళ్లు మహేష్ , అరుణ్ , మంగ తదితరులను ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

మృత్యువును మోసుకొచ్చిన వాటర్ ట్యాంకర్

ఖైరతాబాద్, మార్చి 26: విధులకు వెళ్ళి వస్తున్న ఓ వ్యక్తిని వాటర్ ట్యాంకర్ ఢీకొని ప్రాణాలు తీసింది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. ఏఎస్ రావు నగర్ కు చెందిన కిశోర్ (52) జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి విధులకు హాజరై బుధవారం ఉదయం ఇంటికి తిరిగి వెళుతుండగా గ్రీన్ ల్యాండ్ చౌరస్తా వద్ద అతి వేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ పక్క నుంచి ఢీకొట్టగా కిందపడిపోయిన కిశోర్ అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు డ్రైవర్ మద్యం సేవించి ట్యాంకర్‌ను నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు.

చెరువులో పడి బాలుడు మృతి

శేరిలింగంపల్లి, మార్చి 26: చెరువులో ఓ బాలుడు నీట మునిగి మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా, దోంగ్లి మండలం, కుర్లీ గ్రామానికి చెందిన దంపతులు బాయమ్మవార్ మల్కయ్య, బాలమణిలు బతుకుదెరువు నిమిత్తం నానక్‌రాంగూడ వలసవచ్చి కూలీ పనులు చేసుకుంటున్నారు. వీరికి ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్ద కొడుకు కార్తీక్(14) నానక్ రాంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నారు. సోమవారం ఉదయం మల్కయ్య, బాలమణి ఉదయం 7.30 గంటలకు కూలీ పనులకు వెళ్లారు. సాయత్రం 5.30 గంటలకు తిరిగి వచ్చారు. కార్తీక్ కనిపించకపోవడంతో సమీప ప్రాంతాలలో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బుధవారం ఉదయం 10 గంటల సమయంలో విప్రో చౌరస్తా సమీపంలోని చెరువులో బాలుడి మృతదేహం నీటిపై తేలి ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

PLOT FOR SALE

★చౌటుప్పల్‌కి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653. NT-329226

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-331081

PLOT FOR SALE

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

WANTED

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

CHANGE OF D.O.B.

★I, SHILAJA, M/o. Chethan BM, R/o. Bidarakka, (T)-Hole Narasipur, (D)-Hassan, Karnataka-573 136, have Changed My D.O.B. from 01-07-1979 to 01-01-1983, vide Affidavit Dt. 26-3-2025 before Sec-Bad Court. NT-329893

CHANGE OF NAME

★I, ANSIDEVI, W/o. Pukhraj Chowdary, R/o. H.No. 15-8-503, R.B.Complex, Feel Khana, Begum Bazar, Hyderabad-500 012, Telangana. I have Changed My Name as ANACHI DEVI. NT-330669

★I, A.SARITHA, D/o. Shri A.Sadanandam, R/o. H.No. 2-2-123/470, Road No. 18, Sai Reddy Nagar Colony, Beside Pochamma Temple, Machabollaram, Secunderabad-500 010, Telangana, have Changed My Name as Smt. SIRIMILLA SARITHA RAMKUMAR, W/o. Sri Sirimilla Ramkumar due to My Marriage solemnized on 17-02-2002 (As per Affidavit attested by Notary Date: 24/03/2025). NT-1930

★I, CHAKALI TILAK RAHUL TEJA, S/o. Chakali Nagaraju, Police Constable (AR), P.C.No. 13202, Office of the Commissioner of Police at City Armed Reserved, Petla Burj, Hyderabad, R/o. Flat No. 7247, Block-7, Wing-3 Janapriya Metropolis Moti Nagar, Near Erragadda, Medchal-Malkajgiri Dist. I have Changed My Name as CHINNA TILAK RAHUL TEJA. Hereafter My Name is known as CHINNA TILAK RAHUL TEJA. NT-331085

CHANGE OF NAME

★I, GUMMIDELLY VAISHNAV KUMAR, S/o. G.Krishna, R/o. H.No. 2-10-88, Kummari Basti, Uppal, Uppal Mandal, Medchal-Malkajgiri District, TS. Changed My Daughter's Name from GUMMIDELLY DHAKSSHIKHA to GUMMIDELLY BHAVANA SSREYAAH, Date of Birth: 01-02-2024. NT-329895

LOST

★I, A.NAGA KISHORE, S/o. A.Rajanna, Aged 34 Years, R/o. H.No. 4148, Road No. 11, MIG Phase-II, Vidyuth Nagar, BHEL, Ramachandrapuram, Hyderabad, Telangana-502 032. Lost My Original 2 Wheeler Registration Certificate bearing No. TS15EF0658 at 7.30 AM on 05-02-2025 Near Shamshabad Bus Stop towards Aramgarh. If found, please Contact: +91 9493393198. NT-48214

★I, Smt. SUMITRA G, W/o KN Vijaya Kumar, Permanent R/o. H.No. 42, Sapthagiri Nilaya, 3rd Cross, Pachamma Temple, Hoysala Layout, Amruthahalli, Bengaluru, Karnataka-560 092. That I Lost My Original Registered Sale Deed bearing Document No: 202/2010, Dated 30-01-2010 along with Registered Link Documents Nos: 1846/2007, Dated 05-03-2007, 13526/2006, Dated 08-11-2006, 732/2005, Dated 29-01-2005. All are Registered at SRO Shamshabad, Lost on: 24-02-2025 at SRO Shamshabad area, R.R.Dist. If any found, please Contact: 9742632123. NT-330914

★I, UMA DAS, D/o. Poresh Das, R/o. Shillong-Shella-, Saitsohpen, Cheerrapunjee, East Khasi Hills, Cherrapunjee, Meghalaya State-793 108. That I Lost My Original Indian Passport No: S4890632 on Dated 15-12-2024 at Shamshabad Bus Stop area. If any found, please Call: 8257940385. NT-330914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువు

పాస్టర్ ప్రవీణ్, న్యాయవాది ఇజ్రాయెల్ మరణం బాధాకరం
తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

సమావేశంలో మాట్లాడుతున్న మేడేసాగర్, వినోద్‌కుమార్

ఖైరతాబాద్/ హిమాయత్ నగర్ , మార్చి 26 : దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువైందని, పాస్టర్ ప్రవీణ్ పగడాల, దళిత క్రైస్తవ న్యాయవాది ఇజ్రాయెల్ హత్యలపై పాలకులు కావాలనే కాలయాపన చేస్తున్నాయని తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వాల వైఖరిని ఖండించారు. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు కుట్ర జేస్తుందన్నారు. ప్రవీణ్ ఇంటిపై ఎక్కడా ప్రమాద గాయాలు కాకుండా ఎవరో హింసించినట్లు గాయలు ఉన్నాయన్నారు. దళిత క్రైస్తవుడు న్యాయవాది ఇజ్రాయెల్ హత్య బాధాకరమన్నారు. ఒక న్యాయవాది రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, క్రిస్టియన్ జేపిసి చైర్మన్ సాల్మోన్ రాజు, రిటైర్డ్ జడ్జి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించాలి

ప్రముఖ క్రైస్తవ బోధకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అను మానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరి పిం చాలని పలు క్రిస్టియన్ సంఘాల నేతలు, పాస్టర్లు ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం హైదర్‌గూడలోని ఎన్ ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రిస్టి యన్ సంఘాల నేతలు బిషప్ భాస్కర్, సుజీవన్, సుధీర్ కుమార్ మాట్లాడుతూ హిందూ సం ఘాల నేతల నుంచి తనకు ప్రాణహాని ఉందనే విషయాన్ని వారం క్రితమే సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని చెప్పారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ సంఘాల నేతలు అశోక్,దర్శన్,అభిషేక్, విలియం, రవికుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పార్ట్‌టైం జాబ్, పెట్టుబడుల పేరుతో..

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ ఉద్యోగం, పెట్టుబడుల పేరుతో సైబర్‌నేరగాళ్లు లక్షలు దోచుకుంటున్నారు. మీర్‌పేట్‌కు చెందిన బాధితురాలు వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి. వాట్సాప్‌లో గుర్తుతెలియని నెంబర్ నుంచి ఆరుషి అగర్వాల్ బంధన్ మార్కెట్ అసోసియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి పార్ట్‌టైమ్ జాబ్ అవకాశాలు ఉన్నాయంటూ మేసేజ్ వచ్చింది. బిట్‌కాయిన్ ట్రేడింగ్ చేయడమే ఈ పార్ట్‌టైమ్ ఉద్యోగమని ఒక డెమో చూపించారు. తరువాత కొద్దిసేపటికి బాధితురాలికి ఇచ్చిన చిన్న టాస్క్‌ను పూర్తి చేయించి ఆమెకు స్వల్ప లాభాలు పంచారు. నమ్మకం కుదిరించారు. ఆ తర్వాత ఐజీకాయిన్.టాప్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు, అందులో టాస్క్‌లు పూర్తి చేయాలని రోజు వారిగా మంచి సంపాదన ఉంటుందని సూచించారు. మూడు టాస్క్‌లు పూర్తి చేసిన తరువాత ఆమెకు ఫిక్స్‌డ్ జీతం ఇస్తామంటూ నమ్మించారు. లాభాలొస్తున్నాయంటూ స్క్రీన్‌పై చూపించారు. అప్పటికే రూ. 8,91 లక్షలు బాధితురాలు ఇన్వెస్ట్ చేసింది, ఇంకా రూ. 5.56 లక్షలు పెట్టుబడి పెడితే మీకు ట్రేడింగ్ ఫ్లాట్‌ఫామ్‌ను రిపేర్ చేసి మరిన్ని లాభాలు తీసుకురావచ్చంటూ నమ్మించారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో వ్యాపారంలో పెట్టుబడులు పేరుతో హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారస్తుడిని ఈ ఇద్దరు నేరస్తులు ఫోన్‌లో సంప్రదించి ఆయన ఉత్పత్తులకు ఆర్డర్లిస్తామని చెప్పి నమ్మించారు. నేరగాళ్ల మాటలు నమ్మిన వ్యాపారస్తుడు చార్జెస్ కింద రూ.9,50,531లు వారికి పంపించాడు. బాధితుడితో సంప్రదింపులు మానేయడంతో అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆరు నెలల్లో ఐదుసార్లు బ్రేక్ డౌన్

టాటా షో రూం వద్ద వినియోగదారుడి నిరసన

మాదాపూర్, మార్చి 26: పదేపదే కారు బ్రేక్ డౌన్ కావడంతో కస్టమర్ విసుగు చెంది షోరూంపై కరపత్రాలను పంచడంతో నిర్వాహకులకు వినియోగదారునికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణ సింగ్‌కథనం ప్రకారం ... రాజ్ భవన్ కు చెందిన సామల్ల రాంబాబు న్యాయవాది. 6 నెలల క్రితం ఆయన మాదాపూర్ లోని టాటా షో రూమ్ లో టాటా సఫారీ కారును కొనుగోలు చేశాడు. అప్పటినుండి ఇప్పటివరకు 5 సార్లు కారు పదేపదే బ్రేక్ డౌన్ కావడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. దీంతో ఈ నెల 26 న మాదాపూర్ లోని టాటా షోరూంకు చేరుకొని షోరూంపై కొన్ని విషయాలు కరపత్రంపై ప్రచురించి వచ్చిపోయే వినియోగదారులకు ఇస్తున్నాడు. దీంతో షోరూం నిర్వాహకులకు వినియోగదారునికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరువురు పోలీసులను ఆశ్రయించగా మొదటిసారి కారు బ్రేక్ డౌన్ అయినప్పుడు కస్టమర్ ఫోరంను సంప్రదించినట్లయితే ఆ కారు స్థానంలో మరో కారుని తిరిగి ఇచ్చేవారని, ఇన్ని నెలల తరువాత ఇలా చేయడం సరికాదని, షోరూం నిర్వాహకులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం వినియోగదారునికి కస్టమర్ ఫోరంను సంప్రదించమని చెప్పి పంపించారు.

పాత కక్షలే హత్యకు ఉసిగొల్పాయి

ఆరుగురు నిందితుల అరెస్టు

మన్సురాబాద్, మార్చి 26: ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 23న జరిగిన హత్యకు పాత కక్షలే కారణమని పోలీసులు నిర్ధారించారు. సీఐ వినోద్ కుమార్ కథనం ప్రకారం.. ఎల్బీనగర్ భరత్ నగర్ కు చెందిన బొడ్డు మహేష్(31)తో పురుషోత్తం, నాగార్జున, సందీప్, రాము, రాజ రాకేష్, ఓంకార్ తో సాన్నిహిత్యం ఉన్నది. బొడ్డు మహేష్, పగిళ్ల పురుషోత్తం స్నేహితులైనప్పటికీ కొన్నేళ్లుగా ఇరువురి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. 2023 మార్చిలో ఓ బార్ లో మద్యం సేవిస్తున్న సమయంలో ఓ విషయంపై బొడ్డు మహేష్, పురుషోత్తం మధ్య వాగ్వాదం జరిగింది. క్షణికావేశంలో పురుషోత్తం బీరు బాటిల్‌తో మహేశ్ చెవిపై కొట్టడంతో గాయాలయ్యాయి. ఈ విషయంపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో పురుషోత్తంతో పాటు రాము పై కేసు నమోదైంది.నాటి నుంచి బొడ్డు మహేశ్, పురుషోత్తం మధ్య కక్షలు పెరిగాయి. ఈ క్రమంలో 2024 డిసెంబర్ లో పురుషోత్తం, రాము, నాగరాజుతో పాటు మరికొందరి పై బొడ్డు మహేష్ అతడి స్నేహితులు కత్తులతో దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో పురుషోత్తం తప్పించుకోగా.. అతని మిత్రులైన రాము, నాగరాజులకు తీవ్ర గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన బొడ్డు మహేష్ అతడు స్నేహితులను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. కొన్ని రోజుల క్రితం బొడ్డు మహేష్‌అతడి స్నేహితులు జైలు నుంచి విడుదలయ్యారు. మహేష్ బ్రతికి ఉంటే తనకు ప్రాణహాని ఉందని గ్రహించిన పురుషోత్తం అతని మిత్రులు.. ఎలాగైనా మహేష్‌ను అంతమొందించాలని పథకం వేసుకున్నారు. ఈనెల 23న శనివారం అర్ధరాత్రి 12:40 గంటల సమయంలో బొడ్డు మహేష్ తన స్నేహితుడితో కలిసి యాక్టివా హోండా పై ఆర్టీసీ కాలనీ నుంచి శివగంగా కాలనీ వైపుకు వెళుతున్నాడు. అప్పటికే ఆ ప్రాంతంలో మాటువేసి ఉన్న పురుషోత్తం గ్యాంగ్ మహేష్ శివగంగా కాలనీ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి కారుతో బైకును ఢీకొట్టారు. బైకు పైనుంచి మహేష్ కింద పడిపోగానే కారులో ఉన్న పురుషోత్తం, నాగార్జున, రాము, సందీప్ ఒక్క ఉదుటున కిందికి దిగారు. మహేష్ పై గొడ్డలి, కత్తులు, కొడవళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న మహేష్‌ను ఎల్బీనగర్లోని కామినేని దవాఖానకు తరలించగా అప్పటికి మృతి చెందాడు. హత్యకు పాల్పడిన నిందితులైన పగిళ్ల పురుషోత్తం, నోముల నాగార్జున, మంద సందీప్, గడమోని రాము, రాజా రాకేష్, ఓంకార్ ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు.